TELANGANA CAPITAL

# తెలంగాణ క్యాపిటల్

నిజం.. నిజాయితీ.. నిబద్ధత

TELANGANA CAPITAL NEWS

www.telanganacapitalnews.com

హైదరాబాద్ | సంపుటి : 1 సంచిక : 24 | గురువారం, మే 2, 2024 | కంప్లిమెంటరీ కాపీ | పేజీలు : 4



2లో...

## బీజేపీకి 400 సీట్లు దాటాలి...

### అందులో హైదరాబాద్ ఉండాలి

- మాధవీలతకు మద్దతుగా అమిత్ షా ప్రచారం
- హైదరాబాద్‌లో ఎవరినీ ముట్టుకునే ధైర్యం ఎవరికీ లేదు: అమిత్ షా
- లాల్ దర్వాజ అమ్మవారి గుడి నుంచి సుధా టాకీస్ వరకు ర్యాలీ
- 400 సీట్లతో నరేంద్ర మోదీని మూడోసారి ప్రధానిగా చేద్దామన్న మోదీ
- 40 ఏళ్లుగా హైదరాబాద్‌ను రజాకార్లు ఏలుతున్నారని విమర్శ

### మోదీ, అమిత్‌షా

## నాపై పగబట్టారు...



- ఇది నాపై దాడి మాత్రమే కాదు....
- నాపై కేసులు పెట్టడానికి తెలంగాణలో పోలీసులు లేరా..?
- అమిత్ షా పేక్ వీడియోపై రేవంత్ రెడ్డి ఆగ్రహం
- బలహీనవర్గాలకు అండగా ఉండేది ఇండియా కూటమి మాత్రమేనని వ్యాఖ్య
- తెలంగాణపై, బడుగు బలహీన వర్గాలపై దాడిగా పేర్కొన్న సీఎం
- ప్రధాని మోదీ కన్వర్టెడ్ బీసీ అని ఎద్దేవా..

2లో...



### వారణాసిలో మే 13న

## మోదీ నామినేషన్..!

న్యూఢిల్లీ,మే,1:
లోక్‌సభ ఎన్నికల్లో ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి నుంచి భాజపా తరఫున వరుసగా మూడోసారి పోటీ చేస్తున్నారు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఇందుకోసం ఆయన నామినేషన్ దాఖలు చేసేందుకు ముహూర్తం ఖరారైనట్లు తెలుస్తోంది.మే 13న ఆయన నామినే షన్ పత్రాలు సమర్పించనున్నట్లు యూపీ భాజపా వర్గాలు వెల్ల డించాయి. ర్యాలీకి ముందు ఆయన కాశీ విశ్వనాథుడి ఆలయాన్ని దర్శించుకోనున్నట్లు సమాచారం. అనంతరం వారణాసిలో భారీ ర్యాలీ చేపట్టనున్నట్లు సదరు వర్గాలు పేర్కొన్నాయి. మోదీ నామి నేషన్ కోసం ఇప్పటికే పార్టీ రాష్ట్ర యూనిట్ ఏర్పాట్లు చేసినట్లు సమా చారం. వారణాసి నియోజకవర్గానికి చివరి విడతలో భాగంగా జూన్ 1న పోలింగ్ జరగనుంది.



### తెలంగాణలో

## నిప్పుల వాన..

**ఉదయం నుంచే మండుతున్న ఎండలు**
**జగిత్యాల జిల్లాలో 46.2 డిగ్రీల ఉష్ణోగ్రత**

హైదరాబాద్,మే,1:
తెలంగాణలో భానుడు నిప్పులు కురిపిస్తున్నాడు. ఉదయం నుంచే ఎండలు మండుతుండడంతో జనం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రోజు రోజుకు ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయికి పెరుగుతున్నాయి. పెరుగుతున్న ఎండలకు తోడు వడగాలులు వీస్తుండడంతో ఇండ్ల నుంచి బయటకు వచ్చేందుకు జనం జంకుతున్నారు. బుధవారం జగిత్యాల జిల్లా జైనాలో 46.2, నల్గొండ జిల్లా మాడుగులపల్లిలో 46.2 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. అల్లీపూర్ (జగిత్యాల) 46.1, కొత్తగట్టు (కరీంనగర్) 46, కోల్వాయి (జగిత్యాల) 46,వీణవంక 46, దూల్‌మిట్ట (సిద్దిపేట) 45.9, వెల్గటూరు (జగిత్యాల) 45.9, తెల్దేవరపల్లె 45.8 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్లు టీఎస్‌డీపీఎస్ వివరించింది.



### కేసీఆర్ ప్రచారంపై

## 48 గంటల నిషేధం

- ఈసీ సంచలన నిర్ణయం - స్పందించిన కేసీఆర్
- తన మాటలను అధికారులు సరిగ్గా అర్థం చేసుకోలేదన్న కేసీఆర్
- స్థానిక మాండలికాన్ని అధికారులు అర్థం చేసుకోలేదని వ్యాఖ్య
- కాంగ్రెస్ విధానాలు, హామీల అమల్లో వైఫల్యాన్నే తాను ప్రశ్నించానన్న కేసీఆర్...

2లో...

### చైనాలో కుంగిన రోడ్డు..

## 19మంది మృతి



న్యూఢిల్లీ,మే,1: దక్షిణ చైనాలోని గ్వాంగ్‌డాంగ్ రాష్ట్రంలో బుధవారం ఓ హైవే రోడ్డులో కొంత భాగం కుప్పకూలిపోవడంతో19 మంది మృతి చెందారు. స్థానిక మీడియా తెలిపిన వివరాల ప్రకారం గ్వాంగ్‌డాంగ్ ప్రావిన్స్‌లోని మీజౌ, డాబు కౌంటీ నగరాల మధ్య ఉన్న రోడ్డులో కొంత భాగం తెల్లవారు జామున 2:10గంటల ప్రాంతంలో కూలిపోయింది. ఈ ప్రమాదంలో రోడ్డుపై ప్రయాణిస్తున్న 18 వాహనాల్లోని 49 మంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు.




2లో...

### హృదయం లేని మనిషి

## నరేంద్ర మోదీ

- కార్మికులను, కర్షకులను మోదీ చావగొట్టిండు
- మోదీ కార్మికులను పట్టించుకోలేదు
- డిజీల్, ప్రెటల్‌పై రాష్ట్రంలో పన్ను పెంచలేదు
- సెస్‌ల పేరు మీద సుంకాలు వేసి ధరలు పెంచిండు: కేటీఆర్
- అదానీ, అంబానీలకు పద్నాలుగున్నర లక్షల కోట్ల రుణాలు మాఫీ చేసిండు మోదీ
- నేను చెప్పేది తప్పని బండి సంజయ్, కిషన్ రెడ్డి రుజువు చేస్తే రేపు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా: కేటీఆర్ సవాల్
- అప్పుడప్పుడు మరిచిపోయి లంగలకు ఓట్లు వేస్తే మన నెత్తి మీద కూర్చుంటారు : కేటీఆర్




### తమిళనాడు క్వారీలో

## పేలుడు...

- నలుగురి మృతి..
- పలువురికి గాయాలు

2లో...



## ఢిల్లీ స్కూళ్లకు బాంబు బెదిరింపు....

పాక్ ఐఎస్ఐ,ఐఎస్ఐఎస్‌తో లింక్..!

### దోపిడీ మాత్రమే తెలిసిన గాడిదలకు

## గాడిద గుడ్డే కనిపిస్తుంది



**బండి సంజయ్ స్ట్రాంగ్ కౌంటర్**

2లో...



### ఐదేళ్లలో సిరిసిల్ల...

## నేతన్నకు ఏం చేశావ్..?

**బండి సంజయ్ కు పొన్నం ప్రశ్న..?**



## ఫేక్ వీడియోలు, గోబెల్స్ ప్రచారం బీజేపీకి అలవాటే

**సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు**

సిద్దిపేట,మే,1:
బీజేపీ బీఆర్ఎస్ పార్టీపై గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. బుధవారం సిద్దిపేట పట్టణంలో మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రా మిరెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. గతంలో దుబ్బాక నుంచి ఫేక్ వీడియోలు చేసి ప్రజలపై వదిలిన విషయాన్ని గుర్తు చేశారు. బీజేపీ చేసే అబద్ధాలు, గ్లోబల్ వీడియోలు నమ్మి ప్రజలు మోసపోవద్దని సూచించారు. బీజేపీ అభ్యర్థిపై ఈసీకి ఫిర్యాదు చేస్తాం. రేపు పోలీసులు స్టేషన్‌లో కేసు పెడతామని స్పష్టం చేశారు. వెంకట్రామిరెడ్డికి జనంఅడుగు అడుగునా నీరాజనం పలుకుతున్నారు. కేసీఆర్ కోరిక మేరకు వెంకట్రామిరెడ్డి పోటీ చేస్తున్నారు. వెంకట్రా మిరెడ్డి మచ్చలేని మనిషి, తెల్ల పేపరు లాంటి వ్యక్తి అని కొనియాడు. జేపీచేసే అబద్ధాలు, గ్లోబల్ వీడియోలు నమ్మి ప్రజలు మోస పోవద్దని సూచించారు. బీజేపీ అభ్యర్థిపై ఈసీకి ఫిర్యాదు చేస్తాం.అందరు ఆస్తులు సంపదించుకోవాలనుకుంటే అతను ఆస్తి పంచి పెడుతమంటున్నాడని పేర్కొన్నారు. అందరిలాగా డబ్బుకు విలువ ఇవ్వకుండా కేవలం ప్రజలకు సేవ చేయడానికి వచ్చారన్నారు.

# కేసీఆర్ ప్రచారంపై 48 గంటల నిషేధం...

**ఈసీ సంచలన నిర్ణయం - స్పందించిన కేసీఆర్**
**తన మాటలను అధికారులు సరిగ్గా అర్థం చేసుకోలేదన్న కేసీఆర్**
**స్థానిక మాండలికాన్ని అధికారులు అర్థం చేసుకోలేదని వ్యాఖ్య**
**కాంగ్రెస్ విధానాలు, హామీల అమల్లో వైఫల్యాన్నే ప్రశ్నించా: కేసీఆర్**



**మొదటి పేజీ తరువాయి**
**హైదరాబాద్,మే,1:**
పార్లమెంట్ ఎన్నికల వేళ తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌పై కేంద్ర ఎన్నికల సంఘం చర్యలు తీసుకుంది. 48 గంటల పాటు ఎన్నికల ప్రచారంలో పాల్గొనకుండా కేసీఆర్‌పై నిషేధం విధించింది. 1వ తేదీ రాత్రి 8 గంటల నుండి ఎలాంటి సభలు, ర్యాలీలు, ఇంటర్వ్యూలలో పాల్గొనవద్దని ఈసీ ఆదేశించింది. కాగా, ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇటీవల సిరిసిల్లలో పర్యటించిన కేసీఆర్.. 'కుక్కల కొడుకులు' అంటూ కాంగ్రెస్ నేతలపై తీవ్ర విమర్శలు చేశారు. దీంతో కాంగ్రెస్ నేతలపై కేసీఆర్ అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారని.. ఆయనపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ సీనియర్ నేత నిరంజన్ రెడ్డి ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ నేతల ఫిర్యాదును స్వీకరించిన ఈసీ.. కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చింది. ఈసీ నోటీసులకు కేసీఆర్ రిప్లై ఇచ్చినప్పటికీ సంతృప్తి చెందని ఎన్నికల కమిషన్ కేసీఆర్‌పై 48 గంటల పాటు ప్రచారంలో పాల్గొనకుండా నిషేధం విధించింది. ఎన్నికల ప్రచారం పీక్ స్టేజ్‌లో ఉండగా కేసీఆర్‌పై ఈసీ 48 గంటల నిషేధం విధించడం స్టేట్ పాలిటిక్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది.
నిషేధంపై బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ స్పందించారు. తెలంగాణ స్థానిక మాండలికాన్ని ఈసీ సరిగ్గా అర్థం చేసుకోలేదని.. తాను మాట్లాడిన కొన్ని పదాలపై కాంగ్రెస్ తప్పుగా ఫిర్యాదు చేసిందని క్లారిటీ ఇచ్చారు. ఈసీ ఇంగ్లీష్ ట్రాన్స్‌లేషన్ సరిగ్గా చేయలేదన్నారు. మీడియా సమావేశంలో నావ్యాఖ్యల్లో కొన్ని పదాలను మాత్రమే తీసుకుని ఈసీకి ఫిర్యాదు చేశారని అన్నారు. కాగా, ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇటీవల సిరిసిల్లలో పర్యటించిన కేసీఆర్.. 'కుక్కల కొడుకులు' అంటూ కాంగ్రెస్ నేతలపై తీవ్ర విమర్శలు చేశారు. దీంతో కాంగ్రెస్ నేతలపై కేసీఆర్ అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారని.. ఆయనపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ సీనియర్ నేత నిరంజన్ రెడ్డి ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ నేతల ఫిర్యాదును స్వీకరించిన ఈసీ.. కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చింది. ఈసీ నోటీసులకు కేసీఆర్‌రిప్లై ఇచ్చినప్పటికీ సంతృప్తి చెందని ఎన్నికల కమిషన్ కేసీఆర్‌పై 48 గంటల పాటు ప్రచారంలో పాల్గొనకుండా నిషేధం విధించింది. ఎన్నికల ప్రచారం పీక్ స్టేజ్‌లో ఉండగా కేసీఆర్‌పై ఈసీ 48 గంటల నిషేధం విధించడం స్టేట్ పాలిటిక్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది.

# ఇది నాపై దాడి మాత్రమే కాదు...

నాపై కేసులు పెట్టడానికి తెలంగాణలో పోలీసులు లేరా..?
అమిత్ షా ఫేక్ వీడియోపై రేవంత్ రెడ్డి ఆగ్రహం
బలహీనవర్గాలకు అండగా ఉండేది ఇండియా కూటమి మాత్రమేనని వ్యాఖ్య
ఇది నాపై దాడి మాత్రమే కాదు... తెలంగాణపై, బడుగు బలహీన వర్గాలపై దాడిగా పేర్కొన్న సీఎం
ప్రధాని మోదీ కన్వర్టెడ్ బీసీ అని ఎద్దేవా



**మొదటి పేజీ తరువాయి**
హైదరాబాద్,మే,1:
తనపై కేసులు పెట్టడానికి తెలంగాణలో పోలీసులు లేరా? ఢిల్లీ పోలీసులు అయితే కేంద్రం అధీనంలో ఉంటారు కాబట్టి అక్కడి పోలీసులకు కంప్లైంట్ ఇచ్చి నోటీసులు ఇచ్చారని సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. అమిత్ షాఫేక్ వీడియోపై ఆయన బుధవారం మధ్యాహ్నం మీడియాతో మాట్లాడుతూ... బీజేపీకి ఓటు వేస్తే రిజర్వేషన్లు రద్దవుతాయని హెచ్చరించారు.
ఇండియా కూటమిని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. బలహీనవర్గాలకు అండగా ఉండేది ఇండియా కూటమి మాత్రమే అన్నారు. ఎన్నికల ప్రచారంలో తనను అడ్డుకోవాలని బీజేపీ చూస్తోందన్నారు.
ఇది నాపై దాడి మాత్రమే కాదు....
రాజ్యాంగాన్ని మార్చాలా? వద్దా? అనేదే ఈ ఎన్నికల్లో చర్చనీయాంశమన్నారు. రాజ్యాంగాన్ని రద్దు చేయాలని... రిజర్వేషన్లు తొలగించాలనేది బీజేపీ నిర్ణయమని ఆరోపించారు. తనకు నోటీసులు ఇవ్వడం అంటే తనపై దాడిగా భావించడం లేదన్నారు. ఇది తెలంగాణపై, దళితులు, గిరిజనులపై దాడి అన్నారు. ప్రశ్నిస్తే లోపల వేస్తానని అమిత్ షా అంటున్నారని... ఇలాంటి సమయంలో మీరు ఎటువైపు నిలబడతారో ఆలోచించుకోవాలని ప్రజలకు సూచించారు.
ఏం చెప్పాలో కిషన్ రెడ్డికి అర్థం కావడం లేదన్నారు. ఈస్ట్ ఇండియా కంపెనీ నాడు దేశాన్ని ఆక్రమించినట్లు, ఇప్పుడు అంబానీ, అదానీలు బయలుదేరారని ఆరోపించారు. వారిద్దరికి మోదీ అండగా నిలిచారన్నారు. కేంద్రంలో 30 లక్షల ఖాళీలు ఉన్నాయని, వాటిని భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. మోదీ ప్రభుత్వం నవరత్న కంపెనీలను అమ్మేసిందని... దాంతో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అన్యాయం జరుగుతోందన్నారు. ప్రధాని మోదీ కన్వర్టెడ్ బీసీ అని ఎద్దేవా చేశారు.
ఆయన సీఎం అయ్యాక తన సామాజికవర్గాన్ని బీసీలలో కలిపారన్నారు. అందుకే ఆయనకు బీసీలపై ప్రేమ లేదన్నారు.

# దోపిడీ మాత్రమే తెలిసిన గాడిదలకు గాడిద గుడ్డే కనిపిస్తుంది

## బండి సంజయ్ స్ట్రాంగ్ కౌంటర్

మొదటి పేజీ తరువాయి
హైదరాబాద్,మే,1:



బీజేపీ ప్రభుత్వం తెలంగాణ ఇచ్చింది ఏమీ లేదని.. వారు రాష్ట్రానికి ఇచ్చింది కేవలం గాడిద గుడ్డు మాత్రమే అని సీఎం రేవంత్ రెడ్డి కేంద్రంపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ వ్యాఖ్యలపై కరీంనగర్ ఎంపీ, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి గాడిద గుడ్డు వ్యాఖ్యలకు వివరణగా.. బండి తన ట్విట్టర్ ఖాతాలో ఇలా రాసుకొచ్చారు. 60 ఏళ్లలో కాంగ్రెస్ నిర్మించిన హైవేలకు సమానంగా 10 ఏళ్లలోనే నిర్మిస్తే.. అది కాంగ్రెస్ కు గాడిద గుడ్డు. గిరిజనుల ప్రగతికి సమ్మక్క సారక్క గిరిజన విశ్వవిద్యాలయం ఇస్తే... అది కాంగ్రెస్ కు గాడిద గుడ్డు. రైతుల ఎరువు కష్టాలు తీర్చేలా రామగుండం ఎరువుల కర్మాగారం తెరిపిస్తే.. అది కాంగ్రెస్ కు గాడిద గుడ్డు.పన్నుల వాటా 32% నుంచి 41%కు పెంచి తెలంగాణకు రూ. 1. 60 లక్షల కోట్లు ఇస్తే.. అదికాంగ్రెస్ కు గాడిద గుడ్డు. రాష్ట్రానికి పథకాలు, అభివృద్ధి పనుల కోసం రూ.5 లక్షల కోట్లు ఇస్తే .. అది కాంగ్రెస్ కు గాడిద గుడ్డు. తెలంగాణ ప్రగతికి దాదాపు రూ.10 లక్షల కోట్ల రుణ సాయం అందిస్తే....అది కాంగ్రెస్ కు గాడిద గుడ్డు. తెలంగాణలో రైల్వే అభివృద్ధికి రూ 32,823 కోట్లు ఖర్చు చేస్తే.. అది కాంగ్రెస్ కు గాడిద గుడ్డు. గ్రామీణ పట్టణ మౌలిక సదుపాయాలకు రూ.34 వేల కోట్లకు పైగా ఇస్తే..అది కాంగ్రెస్‌కు గాడిద గుడ్డు.వ్యవసాయం అనుబంధ రంగాల కోసం రూ. 40,559 కోట్లు ఖర్చు చేస్తే...అదికాంగ్రెస్ కు గాడిద గుడ్డు.ఎరువులు,రసాయనాలమీద సబ్సిడీల రూపంలో రూ.39,649 కోట్లు ఖర్చు చేస్తే... అది కాంగ్రెస్ కు గాడిద గుడ్డు. రాష్ట్ర అభివృద్ధిని, సంక్షేమాన్ని నిజంగా కోరుకునేవారికి ఇది బంగారు గుడ్లు... దోపిడీ మాత్రమే తెలిసిన గాడిదల కళ్లకు మాత్రం ఇవి గాడిద గుడ్లు

# బీజేపీకి 400 సీట్లు దాటాలి... అందులో హైదరాబాద్ ఉండాలి

**మాధవీలతకు మద్దతుగా అమిత్ షా ప్రచారం**
**హైదరాబాద్‌లో ఎవరినీ ముట్టుకునే ధైర్యం ఎవరికీ లేదు: షా**
**లాల్ దర్వాజ అమ్మవారి గుడి నుంచి సుధా టాకీస్ వరకు ర్యాలీ**
**400 సీట్లతో నరేంద్ర మోదీని మూడోసారి ప్రధానిగా చేద్దామన్న మోదీ**
**40 ఏళ్లుగా హైదరాబాద్‌ను రజాకార్లు ఏలుతున్నారని విమర్శ**




మొదటి పేజీ తరువాయి
హైదరాబాద్,మే,1: 400 సీట్లతోనరేంద్ర మోదీని మూడోసారి ప్రధానిగా చేద్దామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పిలుపునిచ్చారు. ఈసారి బీజేపీకి 400 సీట్లు దాటడం ఖాయమని... అందులో హైదరాబాద్ కూడా ఉండాలన్నారు. హైదరాబాద్ లోక్ సభనియోజకవర్గంలో పార్టీ అభ్యర్థి మాధవీలతకు మద్దతుగా నిర్వహించిన ర్యాలీలో అమిత్ షా పాల్గొన్నారు.లాల్ దర్వాజ అమ్మవారి గుడి నుంచి సుధాటాకీస్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 40 ఏళ్లుగా హైదరాబాద్‌ను రజాకార్లు ఏలుతున్నారని విమర్శించారు. రజాకార్ల నుంచి హైదరాబాద్‌కు విముక్తి కల్పిద్దామన్నారు. మాధవీలత మాట్లాడుతూ... ఈసారి మనం హైదరాబాద్‌ను గెలుచుకోవాలన్నారు. భాగ్యలక్ష్మి అమ్మవారి వల్ల,ఉజ్జయిని మహంకాళీ శక్తితోఈసారి హైదరాబాద్‌లో కమలం పువ్వు వికసిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

## ఢిల్లీ స్కూళ్లకు బాంబు బెదిరింపు..

# పాక్ ఐఎస్ఐ, ఐఎస్ఐఎస్‌తో లింక్..!

**మొదటి పేజీ తరువాయి**
**న్యూఢిల్లీ,మే,1:**
దేశ రాజధానిలోని పలు స్కూళకు బూటకమపు బెదిరింపులు ఎదురయ్యాయి. దాదాపు 100పాఠశాలకు బాంబు బెదిరింపుఈమెయిళ్లు వచ్చాయి. అయితే, ఈ కేసుపై అధికారులు విచారణ ప్రారంభించారు. వీటికి ఉగ్రవాద లింక్ ఉందా..? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. రష్యాకు చెందిన డొమైన్ ఐపీ అడ్రస్ నుంచి ఈమెయిల్స్ వచ్చినట్లు పోలీసులు తెలిపారు. ఈ బెదిరింపు ఈమెయిళ్లకు పాకిస్తాన్‌తో సంబంధాలను పరిశీలిస్తున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. పాకిస్థానీ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ ఇంటర్-సర్వీసెస్ ఇంటెలిజెన్స్ (ఐఎస్ఐ) సూచన మేరకు ఐఎస్ఐఎస్ మాడ్యూల్ ద్వారా బెదిరింపులు పంపినట్లు అనుమానం ఉందని ఒక అధికారి తెలిపారు. పాఠశాలలకు బెదిరింపులు పంపబడిన ఇమెయిల్ పలు అనుమానాలకు తావిస్తోంది. ఈ ఈమెయిల్‌లో అనేది




అరబిక్ పదం, 2014 నుంచి ఐఎస్ఐఎస్ ఉగ్రవాద సంస్థ దీన్ని విస్తృతంగా ఉపయోగిస్తోంది. ఇస్లామిక్ టెర్రర్ గ్రూప్ భారత్‌పై సైబర్ యుద్ధానికి ప్లాన్ చేస్తోందని, అందుకు ఐఎస్ఐ సాయం చేస్తోందని ఓ అధికారి తెలిపారు. బుధవారం ఉదయం ఈమెయిట్ ద్వారా పలు స్కూళ్లకు బాంబు బెదిరింపులు వచ్చాయి. వెంటనే విద్యార్థుల్ని ఇళ్లకు పంపించారు. అధికారులు పాఠశాలల్ని క్షుణ్ణంగా సోదా చేశారు.

# ఐదేళ్లలో సిరిసిల్ల నేతన్నకు ఏం చేశావ్..?

## బండి సంజయ్ కు పొన్నం ప్రశ్న..

**మొదటి పేజీ తరువాయి**
**హైదరాబాద్,మే,1:**
ఐదు ఏండ్లు ఎంపీగా అధికారంలో ఉండి.. సిరిసిల్ల నేతన్నలకు ఏం చేశారో చెప్పాలని బండి సంజయ్ కు మంత్రి పొన్నం ప్రభాకర్ సవాల్ విసిరారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. నేత కార్మికుల కు మే డే శుభాకాంక్షలు తెలిపారు. ప్రధాన మంత్రి పదవికి కళంకం తెచ్చే విధంగా మోడీ వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. మోడీ ప్రకటనల వల్ల బీజేపీ పడిపోతుందన్నారు. అబ్ కీ బార్ 400 సీట్లు అన్నారు. రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్లు తొలగించ వచ్చని, నియంత లాగ ఉండాలని చూస్తున్నారన్నారు. ఏ ఒక్క బలహీన వర్గాలు బీజేపీకి ఓటు వేస్తలేరని తెలిపారు. మంగళ సూత్రాలు గుంజుకుంటుంది అంటున్నారని మండిపడ్డారు. కార్పొరేటర్ స్థాయికి దిగజారి పోయాడన్నారు. కోట్ల రూపాయల ఆస్తులు అదానీ, అంబానికి కట్టబెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల కమిషన్ అమలు కాకుండా చేశారన్నారు. కులగణన



సర్వేకు అడ్డు చెప్పింది వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. రిజర్వేషన్లు తీసివేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. మన భవిష్యత్తు కాపాడుకోవడానికి కాంగ్రెస్ పార్టీ ని గెలిపించుకుందామన్నారు. తెలంగాణ అభివృద్ధి కావాలంటే ఎంపీ సీట్లను గెలిపించుకోవాలన్నారు. ఎన్నికల కోడ్ ఐపోగానే ఉజ్వలమైన ప్రణాళిక రూపొందిస్తామన్నారు. 10 ఏండ్ల వరకు ఇబ్బంది లేకుండా చేస్తామన్నారు. ఐదు ఏండ్లు ఎంపీగా అధికారంలో ఉండి, బండి సంజయ్ సిరిసిల్ల నేతన్నలకు ఏం చేశావో చెప్పాలన్నారు. ఈ నెల 3న ముఖ్యమంత్రి జన జాతర సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## హృదయం లేని మనిషి

# నరేంద్ర మోదీ



**మొదటి పేజీ తరువాయి**
**హైదరాబాద్, మే, 1 :**
బడా కార్పొరేట్లు అయినా అదానీ, అంబానీలకు పద్నాలుగున్నర లక్షల కోట్ల రుణాలను మోదీ మాఫీ చేయలేదనిఇదే బండి సంజయ్, కిషన్ రెడ్డి రుజువు చేస్తే.. రేపే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. మేడే సందర్భంగా తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మాట్లాడారు. 2019 మార్చిలో కరోనా వచ్చింది. అప్పుడు దేశమంతా అల్లకల్లోలం. రవాణా సౌకర్యాలు స్తంభించిపోయిన పరిస్థితి. పిల్లలను ఎత్తుకుని, సూట్ కేసుల మీద పిల్లలను కూర్చోబెట్టుకొని హైవేల మీద వెళ్లిన పరిస్థితి. ఆ రోజులు మరిచిపోవద్దు. అప్పుడప్పుడు మరిచిపోయి లంగలకు ఓట్లు వేస్తే మన నెత్తి మీద కూర్చుంటారు. ఆనాడు మోదీ కార్మికులను పట్టించుకోలేదు. రైళ్లు, బస్సులు పెట్టమంటే చలనం లేదు. హృదయం లేని మనిషి నరేంద్ర మోదీ. కార్మికులను, కర్షకులను మోదీ చావగొట్టిండు అని కేటీఆర్ పేర్కొన్నారు. మన దేశంలో పెట్రోల్, డీజిల్ దొరకదు. ముడి చమురును తీసుకొచ్చి ప్రాసెస్ చేసి అమ్ము తుంటారు. అయితే 2014లో నరేంద్ర మోదీ ప్రధాని అయినప్పుడు ముడి చమురు బ్యారెల్ ధర 100 డాలర్లు.. ఇవాళ 84 డాలర్లు.ముడి చమురు ధర తగ్గితే పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గాలి కదా..? మోదీ దేవుడు కాబట్టి పెరిగినవి. డిజీల్, ప్రెటల్‌పై రాష్ట్రంలో పన్ను పెంచలేదు. సెస్‌ల పేరు మీద సుంకాలు వేసి పెట్రోల్, డిజీల్ ధర పెంచిండు మోదీ. ఈ పదేండ్లలో సెస్‌ల పేరు మీద 30 లక్షల కోట్లు వసూళ్లు చేశాడు మోదీ. ప్రతి రోజు సుంకం కడుతున్నాం. జాతీయ రహదారుల కోసం సెస్ పెట్టామని కేంద్రం చెబుతోంది. కానీ ప్రతి జాతీయ రహదారిపై టోల్ వసూళ్లు చేస్తున్నారు. ఒక దిక్కు టోల్.. ఇంకో దిక్కు సెస్‌లు గుంజుతున్నారు. మరి రూ. 30 లక్షల కోట్ల గురించి నిలదీస్తే వాస్తవం బయటపడింది.
వీటిలో బడా కార్పొరేట్లు అయినా అదానీ,అంబానీలకు పద్నాలు గున్నర లక్షల కోట్ల రుణాలు మాఫీ చేసిండు మోదీ. నేను చెప్పేది తప్పని బండి సంజయ్, కిషన్ రెడ్డి రుజువు చేస్తే రేపు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని కేటీఆర్ సవాల్ విసిరారు.

# తమిళనాడు క్వారీలో పేలుడు.. నలుగురి మృతి.. పలువురికి గాయాలు

**మొదటి పేజీ తరువాయి**
**న్యూఢిల్లీ,మే,1:**
తమిళనాడులోని విరుదునగర్ జిల్లాలోని కరియాపట్టి ప్రాంతంలోని క్వారీలో బుధవారం ఉదయం భారీ పేలుడు సంభవించింది. పేలుడు ధాటికి నలుగురు మృతి చెందగా, దాదాపు 10 మందికి పైగా గాయాలయ్యాయి. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. పేలుడుకు సంబంధించిన దృశ్యాలు సీసీ టీవీలో రికార్డయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే సహాయక చర్యలు ప్రారంభించారు. ప్రాథమిక నివేదికల ప్రకారం పేలుడు పదార్థాలు నిల్వ ఉంచిన గదిలో పేలుడు సంభవించినట్లు తెలుస్తోంది. క్వారీ అవియార్-కీజొప్పిలి కుందూ రహదారికి సమీపంలో ఉంది. అక్కడ క్వారీలో ఉన్నటువంటి రాళ్లను పగలకొట్టడానికి పేలుడు పదార్థాలను ఒక గదిలో నిల్వచేసి పెట్టారు. ప్రమాదావశాత్తు పేలుడు జరగడంతో క్వారీకి దగ్గరగా ఉన్నటువంటి రెండు వాహనాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. అలాగే పేలుడు ప్రకంపనల ప్రభావం 20 కిలోమీటర్ల వరకు కనిపించింది. పేలుడు ధాటికి అంతా చెల్లాచెదురుగా పడిపోయాయి. పేలుడు పదార్థాలు ఉండడంతో అగ్నిమాపక శాఖ అక్కడికి చేరుకోలేకపోయింది. రెస్క్యూ టీమ్‌లు మెల్లగా శిథిలాలను తొలగించి, పేలని పదార్థాల కోసం వెతుకుతున్నారు. క్వారీలో పేలుడు ఘటనతో కారియాపట్టి హైవేపై స్థానికులు ఆందోళనకు దిగారు. చాలా కాలంగా ఈ క్వారీని మూసివేయాలని ఈ ప్రాంత స్థానికులు ఫిర్యాదులు చేస్తున్నారు. పేలుళ్ల కారణంగా తమ? నివాసాలు దెబ్బ తింటున్నాయని, తరుచూ ట్రక్కులు ప్రయాణిస్తూ, దుమ్ము, ధూళితో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు పలుమార్లు నిరసనలు వ్యక్తం చేశారు. ఈ ఘటన తర్వాత క్వారీని పూర్తిగా మూసివేయాలని వారు ఆందోళనకు దిగారు.



## సంపాదకీయం

గురువారం, మే 2, 2024

### వ్యర్థ జలాలు – జలభద్రత

నీరు నీరు వంకకే పారుతుంది... ఇది మన ఇంగిత జ్ఞానం. నీరు నీటికే చేరాలిగాని వ్యర్థమై పోకూడదు అనేది నేడు మనం నేర్చుకోవాల్సిన ఒక ఆవశ్యక పాఠం. స్వచ్ఛమైన నీరు మనకు అందుబాటులో లేకపోతే మన ఆరోగ్యం దెబ్బ తింటుంది, జీవితం దుర్భరమవుతుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దశాబ్దాలుగా గ్రామీణ ప్రజలకు పరిశుభ్రమైన మంచినీటిని సమకూర్చేందుకు శతథా ప్రయత్నిస్తున్నాయి. వాస్తవంలో జరుగుతున్నదేమిటి? నీటి సరఫరా సదుపాయాలు గ్రామాలకు సమకూరుతున్నా గ్రామస్తులకు నీరు అందుబాటులో లేని గ్రామాలు పెద్ద సంఖ్యలో ఉంటున్నాయి. ఎందుకిలా జరుగుతోంది? నీటి సరఫరా అనేది కేవలం పైప్‌లైన్‌ల నిర్మాణ వ్యవహారం మాత్రమే కాదు, సరఫరా వ్యవస్థకు మూలమైన జలవనరు నిరంతరాయంగా నీటిని సమకూర్చేదిగా ఉండేలా మనం జాగ్రత్తపడాల్సిన అవసరమున్నది. నీటి సరఫరా సదుపాయాలు ఉండవచ్చు. అయితే సరఫరాకు మూలమైన జలవనరు ఎండిపోయినా, కలుషితమయినా నీటి పంపిణీ యంత్రాంగం నిరుపయోగమైపోతుంది. నీటి సరఫరా వ్యవస్థ నిరంతరం పని చేసేలా చూడడం, ముఖ్యంగా సరఫరాకు ప్రధాన ఆధారమైన జలవనరు శాశ్వతంగా ఉండేలా చేయడమనేది చాలా అవసరం. ఇందుకు చేపడుతున్న చర్యలు లోపభూయిష్టంగా ఉంటున్నాయి. భారత ప్రభుత్వ జల్ జీవన్ మిషన్ (జెజెఎమ్) ఈ మౌలిక లోపాన్ని గుర్తించి, దాన్ని తొలగించేందుకు ప్రాధాన్యమిచ్చింది. పైపులు, ట్యాప్‌ల ద్వారా నీరు నిరంతరం ప్రవహించేలా చేయడమే జెజెఎమ్ లక్ష్యంగా ఉన్నది. ప్రతి గృహంలోనూ ట్యాప్ నేర్పాటు చేయడమే కాకుండా, ఆ ట్యాప్ అవిశ్రాంతంగా పనిచేస్తుండడం అంటే నీటి సరఫరాను అన్ని వేళలా కొనసాగిస్తుండడమే జెజెఎమ్ అతి ముఖ్య లక్ష్యంగా ఉన్నది. ఈ లక్ష్యం నెరవేరాలంటే జల వనరుల మన్నికను మెరుగుపరచడంపై దృష్టిని కేంద్రీకరించవలసి ఉన్నది. మరింత స్పష్టంగా చెప్పాలంటే కుంట, చెరువు, సరస్సు ఎట్టి పరిస్థితులలోను అక్రమ ఆక్రమణలకు గురికాకుండా జాగ్రత్తపడాలి. వాటర్ షెడ్ (సరస్సు, నది మొదలైన కేంద్ర స్థానాలకు నీరంతా ప్రవహించే భూభాగం) సురక్షితంగా ఉండాలి. నీటి వనరు నది, సరస్సు లేదా చెరువు ఏదైనప్పటికీ అది సదా పునశ్శక్తిమంతమవుతూ ఉండాలి. భూమిపై విసర్జించిన మల మూత్రాలు లేదా టాయ్‌లెట్లు, ట్యాప్‌లు ఉన్న గృహాలలో వినియోగించి వదిలివేసిన నీటి మూలంగా జలవనరులు కలుషితం కాకుండా ఉండాలి. గృహావసరాలకు సరఫరా చేస్తున్న నీటిలో 80 శాతాన్ని వ్యర్థ జలంగా వదిలివేస్తున్నాం. ఇది విస్మరించలేని వాస్తవం. గ్రామీణ గృహాలలో కనిష్ఠ పరిమాణంలో నీటిని వినియోగించే టాయ్‌లెట్ల నిర్మాణానికే ప్రభుత్వాలు అమలుపరుస్తున్న పారిశుద్ధ్య కార్యక్రమాలు ప్రాధాన్యమిస్తున్నాయి. వ్యర్థ జలంలో చాలా భాగం గ్రే వాటర్ (స్నానాలకు, బట్టలు ఉతకడానికి లేదా వంట పాత్రలు కడగడం మొదలైన పనులకు ఉపయోగించగా వెలువడిన నీరు). ఈ నీటిని వీధుల్లోకి వదిలివేయడం కద్దు. ఆ వ్యర్థ జలాలతో వీధుల్లో మడుగులు ఏర్పడుతాయి. అవి రోగకారక క్రిములకు నెలవులై అంటు వ్యాధులు ప్రబలడానికి కారణమవుతున్నాయి. అంతేకాకుండా ఆ నీటి మడుగులు, భూగర్భ జలాలు, ఉపరితల జలాలు కలుషితమయ్యేందుకు కూడా కారణమవుతున్నాయి. ఈ వ్యర్థ జలాలను సాగు ప్రయోజనాలకు ఉపయోగించడం లేదా భూగర్భ జలాలను పునశ్శక్తిమంతం (రీఛార్జ్) చేసేందుకు వినియోగించడ మనేది చాలా ముఖ్యం. అప్పుడే నీటి సరఫరా నిరంతరాయంగా జరుగుతుంది. ఇది నీరు నీటికి చేరడమే. ఆ నీరు వ్యర్థమైపోదు. నీటి సరఫరాను పారిశుద్ధ్య, వ్యర్థ జల ఉత్పాదన వ్యవస్థతో అనుసంధానం చేయవలసి ఉన్నది. మనం నీటిని కలుషితం చేస్తున్నామంటే దానిని వృథా చేస్తున్నామన్న వాస్తవాన్ని అర్థం చేసుకోవాలి. నిజమేమిటంటే వ్యర్థ జలాలను సురక్షితంగా వదలివేయడం జరగనంతవరకు టాయిలెట్ నిర్మాణ కార్యక్రమం పరిపూర్ణం కాదు. టాయిలెట్ గుంటలలోని మల పంకాన్ని అదే విసర్జన స్థలంలోనే శుద్ధి చేయాలి లేదా మలాన్ని సేకరించి శుద్ధికేంద్రాలకు తీసుకువెళ్లేందుకు అవసరమైన ఏర్పాట్లు ఉండాలి. అలా శుద్ధి చేసిన మలాన్ని నీరు లేదా నేల కలుషితం కాకుండా ఎరువుగా ఉపయోగించుకోవచ్చు. శుద్ధి చేసిన తరువాత దానిని నేలపై పునః ఉపయోగించాలి. మనం తిన్న తరువాత విసర్జించే ఆహారమే మల పదార్థం. పోషకాలు సమృద్ధిగా ఉండే నత్రజని, భాస్వరాన్ని మన ఆహార వనరులు నేల నుంచి తీసుకుంటాయి. ఆహారాన్ని తిని విసర్జించిన తరువాత ఆ మలపదార్థాన్ని మళ్లీ భూమిలో కలిసిపోయేలా చూడాలి. అయితే శుద్ధి చేసిన తరువాత మాత్రమే అలా చేయాలి. వ్యర్థ పదార్థాల పునర్వినియోగమనేది మన ఆరోగ్యానికి హానికరం కాకూడదు.

మరో ముఖ్యమైన వాస్తవమేమిటంటే ప్రజాసమూహాలు భాగస్వాములు కానంత వరకు నీటి సరఫరా పథకాలు సక్రమంగా పని చేయనివిగా మిగిలిపోతాయి. నిజానికి పూర్తిగా నిష్ప్రయోజన మవుతాయి. సమస్యమిటంటే నీటి వనరుల నిర్వహణ, భూముల వ్యవహారాల సంబంధిత అధికార వ్యవస్థలు వేర్వేరుగా ఉండడమే. నీటి వనరుల నిర్వహణ బాధ్యత, నీటిపారుదల వ్యవస్థపై నియంత్రణ వేర్వేరు ప్రభుత్వ విభాగాల పరిధిలో ఉంటాయి. ఆరగాణి ప్రాంతం మరో విభాగం పరిధిలో ఉంటుంది.

## ఉపాధి హామీ పథకం...

# కాంగ్రెస్ ఘనతే





### - కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం
### - వెలిచాల రాజేందర్ ను అధిక మెజారిటీ తో గెలిపించండి
### - ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

తెలంగాణ క్యాపిటల్ న్యూస్ : గన్నేరువరం

ఉపాధి హామీ పథకం ప్రవేశ పెట్టి పేదల జీవితాల్లో మార్పు తీసుకొచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణ అన్నారు. బుధవారం కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా మండల కేంద్రంలో ఉపాధి హామీ కూలీలను కలిసి మాట్లాడారు. కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు ను గెలిపించాలనీ అభ్యర్థించారు . కాంగ్రెస్ పేదల పక్షపాతి అని, అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని అన్నారు. కరీంనగర్ నుండి గుండ్లపల్లి మీదుగా గన్నేరు వరం కు బస్సు సౌకర్యం కల్పించాలని మహిళలు ఎమ్మెల్యే ను కోరగా ఎన్నికల తర్వాత బస్సు సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. అనంతరం పలువురు బీఆర్ఎస్ నాయకులు జువ్వాడి మన్మోహన్ రావు పీచుపల్లి మాజీ సర్పంచ్ పీచు చంద్రారెడ్డి , గన్నేరువరం గ్రామానికి చెందిన వివిధ కుల సంఘాల నాయకులు బూర రామకృష్ణ, తెల్ల భాస్కర్, తెల్ల బక్కయ్య, తెల్ల సుధాకర్ లకు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం చొక్కారావుపల్లి గ్రామానికి చెందిన బూర భూదమ్మ ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కాంగ్రెస్ నాయకులు ముస్కు ఉపేందర్ రెడ్డి, అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, చిట్కూరి అనంతరెడ్డి, కళ్లెం మల్లారెడ్డి, శ్రీదర్ రెడ్డి మాతంగి అనిల్, మార్గం మల్లేశం, నక్క దామోదర్, వెదిరె విజేందర్,న్యాత జీవన్, నక్క అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీల చెంతకు రసమయి

### - బిఆర్ఎస్ పార్టీకి ఓట్ వేయాలని విజ్ఞప్తి

తెలంగాణ క్యాపిటల్ ఇల్లంతకుంట/ బెజ్జంకి :



పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఉపాది హామీ కూలీల వద్దకి బిఆర్ యస్ పార్టీకి ఓటు వేయాలని మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ విజ్ఞప్తి చేశారు. బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని పలు గ్రామాల్లో కరీంనగర్ బీఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ రావ్ కు ఓటు వేయాలని ఉపాది హామీకులీలను అభ్యర్థించారు. ఆయన ఇల్లంతకుంట మండలంలోని అనంతారం, రామోజీపేట, పెద్ద లింగాపూర్, దాచారం గ్రామాలలో మండల బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి ప్రచారాన్ని నిర్వహించినారు. ఈ సందర్భంగా రసమయి బాలకిషన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రజలకు ఎన్నో మాయమాటలు చెప్పిందని , తీరా అధికారంలోకి రాగానే ఒక్క మాట కూడా నిలబెట్టుకోలేదని ఘాటుగా విమర్శించారు. కోతలు లేని కరెంటు గతంలో వుందని, ఇప్పుడేమైంది కోతలున్న కరెంట్ కదా అని ఆయన స్పష్టం చేశారు. ఆయనతోపాటుగా రాజన్న సిరిసిల్ల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గడ్డం నాగరాజు, మండల పార్టీ అధ్యక్షులు పల్లె నరసింహారెడ్డి , సంజీవరెడ్డి , చింతలపల్లి వేణు రావు, సుదగొని శ్రీనాథ్ గౌడ్ , రవీందర్ రెడ్డి, ఓల్లాల రవి, తిరుపతి, షాదుల్ , బోల్లం వెంకటేశం, వికృతి రవీందర్, ఆకుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్లకు సీఎం రేవంత్ రెడ్డి

### - మూడున జనజాతర సభకు హాజరుకానున్న ముఖ్యమంత్రి



తెలంగాణ క్యాపిటల్ న్యూస్ రాజన్న సిరిసిల్ల :

పార్లమెంట్ ఎన్నికల్ల ప్రచారం లో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సిరిసిల్లలో మూడున జరిగే కాంగ్రెస్ పార్టీ జన జాతర సభకు రానున్న దృష్ట్యా సభా ప్రాంగణాన్ని కరీంనగర్ పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు బుధవారం పరిశీలించారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచార పర్వంలో భాగంగా శుక్రవారం రోజున సిరిసిల్లలో కాంగ్రెస్ పార్టీ జన జాతర పేరుతో భారీ బహిరంగ సభను నిర్వహించనున్నట్లు వెలిచాల రాజేందర్ రావు తెలిపారు. ఈ మేరకు ఆయన బుధవారం సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేంధర్ రెడ్డి స్థానిక పోలీస్ అధికారులతో కలిసి సభా ప్రాంగణాన్ని హెలిఫ్యాడ్ ను పరిశీలించారు. ఈ సమావేశానికి జిల్లాలోని నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశం జరిగే స్థలాన్ని తీసుకోవాల్సిన భద్రత చర్య గురించి పోలీసులతో కలిసి చర్చించారు. ఈ సమావేశంలో పలువురు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బెజ్జంకిలో ఘనంగా మేడే వేడుకలు




తెలంగాణ క్యాపిటల్ న్యూస్ బెజ్జంకి:

సిపిఐ, సిపిఎం పార్టీల ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు నిర్వహించినారు. బుధవారం మండలకేంద్రంలో సిఐటియుసి ఆధ్వర్యంలో బెజ్జంకి, రేగులపల్లి, గుండారం, దాచారం, గుగ్గిళ్ళ గ్రామాలలో, ఏఐటియుసి ఆధ్వర్యంలో దేవక్కపల్లి , పోతారం, బెజ్జంకి క్రాసింగ్, పెరికబండ, తోటపల్లి , గుగ్గిళ్ళ , బెజ్జంకి, తిమ్మాయిపల్లి, గాగిల్లాపూర్, వడ్లూరు గ్రామాలలో మేడే ఉత్సవాలలో భాగంగా ఎర్రజెండాలను ఎగురవేశారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ కార్మికుల సమస్యల కొరకు నిరంతరం కృషి చేయాలని 24 గంటల పని దినాన్ని కుదించి, ఎనిమిది గంటలకే పరిమితం చేసిన ఘనత కార్మికుల ఐక్యత వల్ల ఏ సాధ్యమైందని వారంతా స్పష్టం చేశారు . నేటి పాలక వర్గాలు కార్మిక కర్షక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని దీనిని తిప్పి కొట్టాల్సిన సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఎనిమిది గంటల పని దినాన్ని రద్దు పరిచి 12 గంటల పని విధానాన్ని ప్రవేశపెట్టి యాజమాన్యాలకు కొమ్ముకాయాలని ప్రయత్నిస్తుందని, దీనిని కార్మిక కర్షకులంతా వ్యతిరేకించాలని వారు కోరారు . ఈ కార్యక్రమంలో సిపిఎం, సిపిఐ పార్టీల నేతలు బోనగిరి రూపేష్ , తిప్పారం శ్రీనివాస్, పోతిరెడ్డి వెంకటరెడ్డి, సంఘం మధు, బొమ్మిడి సాయి కృష్ణ, సంఘ ఎల్లయ్య, బోనగిరి లింగం, దొంతరవేణి మహేష్, బోనగిరి శ్రావణ్, పండుగ పరుశురాం, కుంభం రాములు, అంతయ్య, మల్లేశం తదితరులు ఉన్నారు.

## గడప గడపకు వెలిచాల సతీమణి



తెలంగాణ క్యాపిటల్ న్యూస్ తిమ్మాపూర్ :

కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు సతీమణి రేఖ, కూతురు రచనలు గడపగడపకు ప్రచారాన్ని బుధవారం తిమ్మాపూర్ మండలం వివిధ గ్రామాలలో నిర్వహించారు. వారు మండలంలోని నల్లగొండ, నుస్తులాపూర్ , గొల్లపల్లి గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ప్రచారం చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొరపల్లి రమణారెడ్డి, కొత్తపల్లి తిరుపతిరెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, బండారుపల్లి లక్ష్మణ్, అనిల్, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శివభక్త మార్కండేయ ఆలయంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి పూజలు



తెలంగాణ క్యాపిటల్ గన్నేరువరం

గన్నేరువరం మండల కేంద్రంలోని శివా భక్తా మార్కండేయ ఆలయంలో బుధవారం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యన్నాయణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలయ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఆలయ అభవృద్ధికి నిధులు కేటాయించుతనని తెలిపారు అనంతరం ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ సభ్యులు జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యకరమంలో ఎంపీపీ లింగాల మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి,అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, బూర వెంకటేశ్వర్లు, రామకృష్ణ, నర్సయ్య, తెల్ల భాస్కర్, సత్తయ్య, సుధాకర్, ఒడ్నాల అంజయ్య, బలరాం, తెల్ల రవీందర్ ,భిమనతిని వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నించే గొంతుకు పట్టం కట్టండి

### - వినోద్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించండి




తెలంగాణ క్యాపిటల్ న్యూస్ , రామడుగు:

పార్లమెంటులో ప్రశ్నించే గొంతుక అయిన బోయినపల్లి వినోద్ రావ్ కు ప్రజలు మద్దతు తెలుపాలని గోపాల్ రావు పేట బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాది హామీ పనులు చేసుకుంటున్నా కూలీల వద్దకు వచ్చి ఎండ తీవ్రత నుండి ఉపశమనం కలిగించడం కోసం కూలీలకు చల్ల ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ఎంపీ ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి వినోద్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించి పార్లమెంటుకు పంపాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు దాసరి రాజేందర్ రెడ్డి, పూడూరి మల్లేశం, వేల్పుల హరికృష్ణ, సుద్దాల మల్లేశం, రేణిగుంట అశోక్, పురాణం రమేష్, సిరిపురం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు అండగా ఉన్నది....

# కాంగ్రెస్ పార్టీనే

## - రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ క్యాపిటల్ న్యూస్: రాజన్న సిరిసిల్ల ప్రతినిధి

కార్మికుల కోసం నిరంతరం పాటుపడింది , కార్మికులను ఆదుకున్నది కాంగ్రెస్ పార్టీ అని రాష్ట్ర బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ స్పష్టం చేశారు. ఆయన మేడే సందర్భంగా సిరిసిల్ల పట్టణంలో కరీంనగర్ పార్లమెంట్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు ప్రభుత్వ విప్ , వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాసులతో కలిసి బుధవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. నిరంతరం శ్రమిస్తు , జీవనాన్ని కొనసాగిస్తున్న కార్మిక సోదరులందరికీ మేడే సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు . 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో కార్మికుల కొరకు ఎన్నో చట్టాలను తెచ్చింది కాంగ్రెస్ పార్టీ అని చెప్పుకొచ్చారు . కాంగ్రెస్ పాలనలో మేడే సందర్భంగా సిరిసిల్ల పట్టణంలో పలు ప్రాంతాలలో ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించి మేడే వేడుకలను కార్మికులతో కలిసి జరుపుకున్నారు. భారీ ర్యాలీ నిర్వహించిన అనంతరం అంబేద్కర్ చౌరస్తా వద్ద జరిగిన బహిరంగ సభలో వారు మాట్లాడడం జరిగింది. కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పలువురు నేతలు కోరినారు. ఈ సమావేశంలో కేకే మహేందర్రెడ్డి తో పాటు పలురు నియోజకవర్గ నేతలు పాల్గొన్నారు.

# బెజ్జంకి జెడ్పిటిసి పయనం ఎటు ..?

## - సైలెంట్ మోడ్ లో జడ్పిటిసి..
## - బీజేపీ లో చేరనున్నట్లు టాక్ ..!



తెలంగాణ క్యాపిటల్ ప్రతినిధి (బూట్ల సూర్యప్రకాశ్) మానకొండూర్ నియోజికవర్గం : సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం జిల్లా ప్రజా పరిషత్ ప్రాదేశిక సభ్యురాలు కనగండ్ల కవిత తిరుపతి బీఆర్ఎస్ పార్టీ నుండి ఎన్నికయ్యారు. పార్టీ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే ఎన్నికల ముందు చురుకుగా పాల్గొనేవారు. ప్రస్తుతం జెడ్పిటిసి పార్టీ ప్రచారానికి దూరంగా సైలెంట్ గా ఉంటున్నారు. బి.ఆర్.ఎస్ శ్రేణులు సైతం జెడ్పిటిసి కి ఎలాంటి సమాచారం కూడా ఇవ్వడం లేదని తెలియ వచ్చింది. ఇప్పటికే బెజ్జంకి మండలం నుండి పలువురు నేతలు బి.ఆర్.ఎస్ ను వీడి కాంగ్రెస్ పార్టీలో మంగళవారం చేరారు. మరికొందరు కూడా బి.ఆర్.ఎస్ ను వీడనున్నట్లు రాజకీయ వర్గాల అంచనా. ఇంత జరుగుతున్నా మానకొండూరు నియోజకవర్గ ఇంచార్జి కూడా చేరికలను ఆపడం లేదని , పార్టీలో కొనసాగుతున్న వారిని సైతం పట్టించుకోవడం లేదని ఆరోపణలు ఉన్నాయి . సిద్దిపేట శాసనసభ్యులు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుకు నమ్మిన బంటులా ఉన్న జెడ్పిటిసి గత వారం రోజుల క్రితం బెజ్జంకిలో జరిగిన, హరీష్ రావు రోడ్ షోల సైతం హాజరు కాలేదు. జెడ్పిటిసి కవిత భర్త తిరుపతి సైతం పార్టీ కి అంటీ ముట్టినట్లుగానే ఉంటున్నారు. వీరు కాంగ్రెస్ పార్టీ లో గత అసెంబ్లీ ఎన్నికలకు ముందే చేరనున్నారనీ జోరుగా ప్రచారం జరిగింది. ఏమైందో ఏమోగానీ అసెంబ్లీ ఎన్నికలలో బీఆర్ఎస్ లో కొనసాగుతూ పార్టీ అభ్యర్థి గెలుపు కొరకు ప్రచారం సైతం నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికల అనంతరం బీఆర్ఎస్ పార్టీ నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో గాని, ప్రచారంలో గాని, పాల్గొనడం లేదు. జెడ్పిటిసి సైలెంట్ వెనుక ఉన్న మర్మం ఏమిటో??? బీఆర్ఎస్ నేతలు పట్టించుకోకపోకపోవటం ఏమిటో???? విచిత్రంగా ఉందని రాజకీయ పండితులు ప్రశ్నిస్తున్నారు. జడ్పిటిసి సైతం కాంగ్రెస్ పార్టీలో చేరటానికి సన్నాహాలు చేస్తున్నారని, ఆ పార్టీలో చేరితే తిరిగి జడ్పిటిసిగా తమకే అవకాశం ఇస్తేనే వస్తామని, షరతును విధించినట్లు తెలిసింది. కానీ కాంగ్రెస్ పార్టీకి చెందిన బెజ్జంకి మండల నేతలు జెడ్పిటిసిని ఎట్టి పరిస్థితుల్లో కాంగ్రెస్లో చేరనీయవద్దని అధిష్టానానికి ఫిర్యాదులు చేసినట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సైతం షరతులతో పార్టీలోకి వస్తానంటే వద్దని, పార్టీకి పని చేయండి.. అని తర్వాత ఆలోచిస్తామని అనడంతో జడ్పిటిసి వెనుకడుగు వేసినట్లు తెలిసింది. ఇది ఇలా ఉండగా బిజెపిలోకి వెళితే ఎలా ఉంటుందని కూడా జెడ్పిటిసి ఆలోచిస్తున్నట్లుగా తెలుస్తోంది. బీఆర్ఎస్ లో కొనసాగ లేక, కాంగ్రెస్ లో గేట్లు తెరుచుకోక, ఏం చేయాలో తెల్చుకోలేకపోతున్నవారు బిజెపిలో చేరాలి అని , ఆ పార్టీలో అయితే తిరిగి చక్రం తిప్పే అవకాశాలు మెండుగా ఉంటాయని అంచనా వేస్తున్నట్లు రాజకీయ వర్గాల ద్వారా స్పష్టమవుతుంది.

# గన్నేరువరం మండలంలో ఘనంగా మేడే వేడుకలు



తెలంగాణ క్యాపిటల్ న్యూస్ గన్నేరువరం : గన్నేరువరం మండల వ్యాప్తంగా కాంగ్రెస్, బి ఆర్ ఎస్, సిపిఐ, సిపిఎం పార్టీల, భవన నిర్మాణ కార్మికుల మండల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు నిర్వహించినారు. గన్నేరువరం, మైలారం, గునుకులకొండాపూర్, గుండ్లపల్లి గ్రామాలలో మేడే ఉత్సవాలలో భాగంగా ఎర్రజెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కార్మికుల సమస్యల కొరకు నిరంతరం కృషి చేస్తమన్నరు. కార్మికుల ఐక్యతతో తమ న్యాయమైన డిమాండ్ల సాధ్యం అవుతుందన్నారు. నేటి పాలక వర్గాలు కార్మిక కర్షక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని దీనిని తిప్పి కొట్టాల్సిన సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్ పార్టీల నేతలు కాంతల అంజి రెడ్డి, భవన నిర్మాణ కార్మికుల మండల అధ్యక్షుడు మైసంపల్లి మల్లేశం, బోయిని సమ్మయ్య, బోయిని బాలయ్య, మంకలి ప్రభాకర్, విలసగరం రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ టర్న్అవుట్ అకస్మాత్తుగా పెరగడంపై మమత సందేహం



ఫరక్కా : లోక్‌సభ ఎన్నికల తొలి విడత , రెండో విడతల్లో ఓటింగ్ డేటాను సవరిస్తూ ఎన్నికల కమిషన్ తుది జాబితా ప్రకటించడం ,ఇందులో ఓటర్ టర్న్అవుట్ అకస్మాత్తుగా పెరగడంపై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ సందేహాలు వ్యక్తం చేశారు.ఎన్నికల కమిషన్ తాజా గణాంకాల్లో పోలింగ్ శాతం ఒక్కసారిగా పెరగడం ఆందోళన కలిగిస్తోందన్నారు. పశ్చిమబెంగాల్ లోని ఫరక్కాలో బుధవారం నాడు జరిగిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ,పలు ఈవీఎంల జాడ తెలియకుండా పోవడంతో ఫలితాలను బీజేపీ తారుమారు చేసే అవకాశాలున్నాయనే సందేహం కలుగుతోందన్నారు. తొలి, రెండో విడత ఫైనల్ టర్న్అవుట్‌ను ఎన్నికల కమిషన్ మంగళవారం విడుదల చేసింది. రెండు విడతల్లోనూ ఓటింగ్ శాతం 66 శాతానికి పైగా ఉంది. ఇంతకు ముందు పోలింగ్ లెక్కలతో పోలిస్తే ఈసీ తుది జాబితాలో ఓటింగ్ శాతం 3 నుంచి 4 శాతం పెరిగింది. ఈసీ ప్రకటించిన తుది జాబితా ప్రకారం తొలి విడతలో 66.14 శాతం పోలింగ్ నమోదు కాగా, రెండో విడతలో 66.71 శాతం నమోదైంది. రెండు దశలకు సంబంధించి రాష్ట్రాల పరంగా పార్లమెంటరీ నియోజకవర్గాల వారీగా ఈ జాబితాను ఈసీ విడుదల చేసింది.

# సనాతన ధర్మాన్ని అవమానించిన కాంగ్రెస్ : యోగి ఆదిత్యనాథ్



లక్నో: స్వాతంత్ర్యం అనంతరం దిశను కోల్పోయిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు నాయకత్వ రహితంగా కూడా మారిపోయిందని ఉత్తర్ ప్రదేశ్ ముఖ్యమంత్రి, బిజెపి నాయకుడు యోగి ఆదిత్యనాథ్ విమర్శించారు. భారతీయ నాగరికతను, సంస్కృతిని అప్రతిష్ట పాల్జేయడానికి కాంగ్రెస్ నాయకులు ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు. బుధవారం నాడిక్కడ ఆయన విలేకరులతో మాట్లాడుతూ భారతీయ సంస్కృతిని దూషించడానికి, సనాతన ధర్మాన్ని అవమానించడానికి కాంగ్రెస్ నాయకులు పదేపదే ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు. గతంలో యుపిఎ హయాంలో కేంద్ర హోం మంత్రిగా పనిచేసిన ఒక కాంగ్రెస్ నాయకుడు కాషాయ ఉగ్రవాదం పేరుతో భారతీయ సనాత సంస్కృతిని అవమానించడానికి ప్రయత్నించారని ఆయన తెలిపారు. దేశంలో తీవ్రవాదం, నక్సలిజం సమస్యలకు కాంగ్రెస్ విధానాలే కారణమని ప్రతి ఒక్కరికీ తెలుసునని ఆయన అన్నారు. నేడు ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశంలో ఉగ్రవాదం, నక్సలిజం మాత్రమే కాక ఈశాన్య ప్రాంతాలలోని ఉగ్రవాదం, అరాచకం సమస్యలు కూడా పరిష్కారమయ్యాయని యోగి తెలిపారు.

# వడదెబ్బతో బాలుడు మృతి

తెలంగాణ క్యాపిటల్ న్యూస్ రామడుగు : రామడుగు మండలం గోపాల్ రావు పేట గ్రామానికి చెందిన కళ్లెం అంజయ్య పుష్ప దంపతుల కుమారుడు యశ్వంత్ వడదెబ్బతో మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. స్థానికుల వివరాల ప్రకారం రోజు వారిలాగే ఇంటి ఆవరణలో ఆడుకుంటున్న యశ్వంత్ ఒక్కసారిగా స్పృహ తప్పి కింద పడిపోవడంతో తల్లి దగ్గరకు తీసుకొని ఎంత లేపిన లేవకపోవడంతో మృతి చెందినట్లు తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన అంజయ్య పుష్ప దంపతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

# కెసిఆర్‌కు బిగ్ షాక్..

## కాంగ్రెస్‌లో చేరిన ఇంద్రకరణ్ రెడ్డి




లోక్ సభ ఎన్నికల వేళ బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. పార్టీ కీలక నేత ఇంద్రకరణ్ రెడ్డి.. కాంగ్రెస్ పార్టీలో చేరారు. కొద్దిసేపటిక్రితం ఆయన గాంధీ భవన్ లో ఏఐసీసీ ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. అంతకుముందు, బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి ఇంద్రకరణ్ రెడ్డికి రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను అధినేత కేసీఆర్‌కు పంపించారు. బీఆర్ఎస్ సర్కార్ లో ఇంద్రకరణ్ రెడ్డి మంత్రిగా పనిచేశారు. కాగా, ఇప్పటికే పలువురు బీఆర్ఎస్ ముఖ్య నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# దొరలు... జెరా ఇటో కన్నేయండి!

## కార్యకర్తల బతుకులు మారేదెన్నడు...

## ఆకలితో అలమటించాల్సిందేనా !

## ఎండిన డొక్కతో ఎన్ని రోజులీ ఈ పోరాటం !

## ప్యారాషూట్ నాయకులకే ప్రాధాన్యత

## కార్యకర్తలను పట్టించుకోని ఎంపీ అభ్యర్థులు



తెలంగాణ క్యాపిటల్ న్యూస్ కరీంనగర్ ప్రతినిధి : జెండా మోసేది కార్యకర్త ప్రాణాలకు తెగించి కొట్లాడేది కార్యకర్త పార్టీని అధికారంలోకి తీసుకు వచ్చేది కార్యకర్త మొన్న 2023 జరిగిన ఎమ్మెల్యే ఎన్నికల్లో ప్రతి నియోజకవర్గంలో పార్టీ లు గెలిచాయంటే దానికి కారణం కార్యకర్త, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లాంటి వారు కార్యకర్తకు పాదాభివందనం చేశారు అలాంటిది ప్రస్తుతం కరీంనగర్ పార్లమెంట్ నియోజికవర్గంలో ఇందుకు భిన్నంగా ఉంది కార్యకర్తలను ఇక్కడి బి.ఆర్.ఎస్ , కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థులు కనీస పట్టింపు లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ఎన్నికల్లో నమ్ముకున్న సీనియర్ నాయకులు నట్టేట ముంచి పార్టీ మారడంతో కీలక సమయం లో అన్ని తామై పార్టీ గెలుపు లో క్రియాశీల పాత్ర పోషించిన కార్యకర్తలు ప్రస్తుతం ఈ ఎన్నికల్లో వాళ్లని పలుకరించే నాధుడే కరువయ్యాడు. పార్టీ లో ప్యారాషూట్ నాయకుల వల్ల నిజమైన కార్యకర్తలకు నాయకులకు విలువ లేకుండా పోయింది. పార్టీ కష్ట కాలంలో ఉన్న సమయంలో పక్కా పార్టీలకు వలస వెళ్లిన ప్యారాషూట్ నాయకులకు ప్రస్తుతం ఇంచార్జి, కొ ఆర్డినేటర్ ల పదవులు ఇచ్చి నిజమైన కార్యకర్తలను గేటు ముందు నిలబెట్టుతున్నారు. కార్యకర్త అంటే కాపలా కుక్కల చూస్తున్నారని కార్యకర్త లేకుంటే ఎ నాయకుడు లేడు అది తెలుసుకున్న రోజే నిజమైన నాయకుడు అవుతాడు. కార్యకర్త కుటుంబం ఎన్ని కష్టాల్లో ఉన్నా పట్టిన జెండా వదలడు అలాంటి కార్యకర్తలను పట్టించుకోవడం లేదనే వారి ఆవేదన. ఎంపీ ఎన్నికల ప్రచారం ప్రారంభం అయి బి.ఆర్.ఎస్ పార్టీ నెల రోజులు దాటింది కాంగ్రెస్ పార్టీ పది రోజులు అవుతుంది ఇంత వరకు ఒక కార్యకర్తలకు నీకు మేము ఉన్నాం అని బరోసా ఇచ్చే నాయకుడు లేడు.

### ప్యారాషూట్ నాయకుల మాయలో ఎంపీ అభ్యర్థులు

ఎంపీ అభ్యర్థుల చుట్టూ నియోజిక వర్గానికి ఒకరు షాడో నాయకులు ఉంటారు వారు చెప్పింది ఎంపీ అభ్యర్థి వినాలి లేదంటే ఆ నియోజిక వర్గం మొత్తం అతలాకుతలం చేయడమే విల్లా టార్గెట్ ఎన్నికల సమయం లో అందరిని కలుపుకొని పోవాలి కానీ ఈ షాడోల వల్ల చాలా గ్రామాల్లో పట్టణాల్లో ఇబ్బంది అవుతుంది వారం రోజుల క్రితం మానకొండూర్ నియోజికవర్గం లో ఎంపీ అభ్యర్థుల సతీమణులు ప్రచారం చేస్తే అక్కడ మండల పార్టీ నాయకులు ప్రొటకాల్ సమాచారం ఇవ్వాలి మీరు ప్రచారం చేయొద్దు మా అనుమతి ఉంటే నే ప్రచారం చేయాలి అని ఆ నాయకుడికి ఎంపీ అభ్యర్థి తో చెప్పించి ప్రచారం చేసే వాళ్ళని కూడా పార్టీకి దూరం చేస్తున్నారని వాళ్లకి సంబంధించిన కోటరి మాత్రమే పార్టీలో ఉండాలి తప్ప ఇతర నాయకులు కార్యకర్తలది ప్రేక్షక పాత్రే కావడం బాధాకరం.

### అత్యాశలో అభ్యర్థులు

కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థులు ఆశతో లేరు అత్యాశతో ఉన్నారు. గెలుపు మాది అంటే మాదే అనే ఊహల్లో ఉన్నారు. ప్రచారం మే క్షేత్ర స్థాయిలో చేయలేక పోతున్న ఎంపీ అభ్యర్థులు వారి వద్ద ఉండే కొంత మంది షాడోల మాటల వల్ల భూమి మీద ఆగలేక పోతున్నారని కానీ ప్రజల్లోకి వెళితే పరిస్థితి ఎలా ఉందో అర్థం అవుతుంది. బి.ఆర్.ఎస్ అభ్యర్థి మేధావి అని చెప్పుకోవడానికి తప్ప దేనికి పనికి రాడనని అతనితో పది సంవత్సరాలుగా ఉంటున్న విద్యార్థి నాయకుడికి ఒక పదవి ఇప్పించుకోలేక పోయాడు అతను గెలిచి మనల్ని పట్టించుకుంటాడ అని అంటున్నారు ఇక కాంగ్రెస్ అభ్యర్థి రాజేందర్ రావ్ యూత్ కాంగ్రెస్ జిల్లా సమావేశాలు లెత్తుకుంటే అక్కడ చాయ్ బిస్కెట్ కూడా అందజేయని వారు రేపటి రోజు ప్రజలకి ఏమీ చేస్తారని వాళ్ల స్వంత పార్టీ కార్యకర్తలే గుస గుస లాడుతున్నారు ఇక నయిన దొరల పాలనకు స్వస్తి చెప్పి ప్రజాపాలన దిశగా కాంగ్రెస్ , బి ఆర్ యస్ అభ్యర్థులు మారితే కార్యకర్తలు గుండెల్లో పెట్టుకుంటారు.